ఉద్యోగాల పేరుతో మోసం

ఖమ్మంకు చెందిన సైబర్ నేరగాడి అరెస్టు

సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): డేటా ఎంట్రీ ఉద్యోగాలిప్పిస్తానంటూ నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఖమ్మంకు చెందిన సైబర్ నేరగాడిని హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. సైబర్‌క్రైమ్స్ డీసీపీ కవిత కథనం ప్రకారం.. ఖమ్మం నివాసి పవన్ కళ్యాణ్ గతంలో ఇంటర్‌నెట్ కేఫ్ నిర్వహించాడు. ఆదాయం సరిపోకపోవడంతో మోసాల బాట పట్టాడు. ఇందులో భాగంగా లోకల్ యాప్‌లో కన్సల్టెన్సీ నిర్వాహకుడిగా పోస్టు చేశాడు. అందులో ఉన్న నంబర్‌కు నిరుద్యోగులు కొందరు ఫోన్ చేయగా.. తాను టీక్యూర్ కంపెనీ మేనేజర్‌నంటూ పరిచయం చేసుకున్నాడు. ఉద్యోగం కావాలంటే తొలుత రూ. రెండువేలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలంటూ వసూలు చేసి, నకిలీ లెటర్లు పంపించాడు. దీంతో పాటు డేటా ఎంట్రీ పనులు ఉన్నాయంటూ మరికొందరిని నమ్మించి, తొలుత డబ్బు వసూలు చేశాడు. ఇలా నగరానికి చెందిన ఓ బాధితుడికి ఫోన్ చేశాడు. అతడి వద్దనుంచి కూడా తొలుత రూ. రెండు వేలు వసూలు చేశాడు. ఆ తరువాత అతడికి డేటా వర్క్ పని ఇచ్చాడు. ఆ పని సరిగ్గా చేయలేదంటూ పెనాల్టీలు వేయడం, ఆ తరువాత మరో పని చేయాలంటూ మరికొంత అడ్వాన్స్‌గా తీసుకున్నాడు. ఈ విధంగా.. రూ. 5,73,208 మోసం చేయడంతో బాధితుడు సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు బుధవారం నిందితుడిని ఖమ్మంలో అరెస్ట్ చేసి నగరానికి తరలించారు.

సమయస్ఫూర్తిని చాటిన కానిస్టేబుళ్లు

అభినందించిన సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): మంటలంటుకున్న కారును డ్రైవింగ్ చేస్తున్న ఓ వ్యక్తిని సమయస్ఫూర్తితో కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నర్సింగ్‌రావు, కృష్ణ సాయిరామ్‌ను రాచకొండ సీపీ సుధీర్‌బాబు బుధవారం తన కార్యాలయంలో అభినందించారు. ఈ నెల 15న జిల్లెలగూడ ప్రాంతం నుంచి వెంకటేశ్ కారులో కడ్తాల్ వెళ్తున్నాడు. ఆర్‌సీఐ రోడ్డులో వెళ్తుండగా కారుకు మంటలంటుకున్నాయి. ట్రాఫిక్ డ్యూటీలో ఉన్న కానిస్టేబుళ్లు వెంటనే అప్రమత్తమై కారులో ఉన్న వెంకటేశ్‌ను కిందకు దింపారు. అటుగా వెళ్తున్న వాటర్ ట్యాంకర్ సహాయంతో మంటలార్పారు. కానిస్టేబుళ్లు స్పందించిన తీరును గుర్తించిన ఎల్బీనగర్ ట్రాఫిక్ డీసీపీ వి.శ్రీనివాస్ వారిని అభినందించి, సీపీ వద్దకు వారిని తీసుకెళ్లారు.

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

చిట్టీల ఏజెంట్ వేధింపులే కారణమంటూ కుటుంబసభ్యుల ఆరోపణ

దుండిగల్, జూలై 17: చిట్టీల వ్యాపారి వేధింపులతో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కృషికాలనీకి చెందిన పెనుబోతు రవికుమార్ (27) ప్రైవేట్ ఉద్యోగి. రెండేండ్ల కిందట సాయిబాబానగర్‌కు చెందిన చిట్టీల ఏజెంట్ వద్ద స్నేహితుడితో కలిసి రూ.5 లక్షల చిట్టీ వేసి, ఎత్తుకున్నాడు. అయితే, ఆర్థిక ఇబ్బందుల కారణంగా రవికుమార్ గతకొన్ని నెలలుగా చిట్టీ డబ్బులు చెల్లించడంలేదు. ఎలాగైనా డబ్బులు చెల్లించాలంటూ ఏజెంట్ ఒత్తిడి పెంచాడు. దీంతో తీవ్ర మానసిక ఆందోళనకు గురైన రవికుమార్ మంగళవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకుని బలవన్మరణం చెందాడు. చిట్టీల ఏజెంట్ ఒత్తిడి చేయడం వల్లే రవికుమార్ బలవన్మరణానికి పాల్పడినట్లు కుటుంబసభ్యులు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

'నిజాంపేట కార్పొరేషన్ స్థలాన్ని కాపాడండి'

వివరాలు వెల్లడిస్తున్న బీజేపీ నేతలు

దుండిగల్, జూలై 17: బాచుపల్లి మండలం నిజాంపేటలోని వంద కోట్ల కార్పొరేషన్ స్థలాన్ని కాపాడాలని నిజాంపేట కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీశ్ డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట కార్పొరేషన్ కార్యాలయం నిర్మించేందుకు 2020లో అప్పటి జిల్లా కలెక్టర్ నిజాంపేటలోని సర్వే నంబర్ 233/1, 3లో రెవెన్యూ, పోలీస్ అధికారుల సమక్షంలో భూ సర్వే చేశారని, 4 ఎకరాల 19 గుంటల స్థలాన్ని కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణం కోసం హద్దులు ఏర్పాటు చేశారని, కార్పొరేషన్ కూడా స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు రూ.10 లక్షలు ఖర్చు చేస్తూ కార్పొరేషన్ కార్యాలయం నిర్మాణానికి ఈ ఏడాది మార్చి 3న శంకుస్థాపన కూడా చేశారన్నారు. అయితే, ఇటీవల సదరు 4.19 ఎకరాల స్థలాన్ని కొట్టేయడానికి స్కెచ్ వేసిన ప్రైవేట్ వ్యక్తులకు కార్పొరేషన్‌కు చెందిన అధికార పార్టీ కీలక నేత వెనుకుండి కొమ్ముకాస్తున్నాడన్నారు. ఒకవైపు ప్రభుత్వ ఆస్తులు కాపాడుతామంటూ చెబుతున్న సీఎం రేవంత్‌రెడ్డి స్ఫూర్తికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తూట్లు పొడుస్తున్నారన్నారు. ఇప్పటికైనా రూ.100 కోట్ల విలువైన కార్పొరేషన్ స్థలాన్ని కాపాడాలని, లేని పక్షంలో అధికారులను, ప్రజాప్రతినిధులను ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెడుతామని హెచ్చరించారు. సహకరిస్తున్న మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులపై చర్యలు తీసుకునే విధంగా పైఅధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు అమలేశ్వరి, అరుణ్ కుమార్, కవితా రెడ్డి, మాధవరావు, కుమార్‌గౌడ్, ఎల్లస్వామి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్వాన్‌లో ప్రైవేట్ బస్సు దగ్ధం

కార్వాన్, జూలై 17: రోడ్డు పక్కన పార్కింగ్ చేసి ఉన్న ఓ ప్రైవేటు మినీ బస్సు అగ్నికి ఆహుతైంది. ఈ ఘటన టప్పాచబుత్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. కార్వాన్‌కు చెందిన ఇర్ఫాన్ మినీ బస్సుతో ట్రావెల్స్ నడుపుతున్నాడు. ప్రతిరోజు ఓ మినీ బస్సును టోలి మసీదు ప్రాంతంలో రోడ్డుకు పక్కన పార్కింగ్ చేస్తాడు. ఎప్పటి మాదిరిగానే మంగళవారం రాత్రి కూడా ఓ బస్సును అక్కడ పార్క్ చేసి వెళ్లాడు. బుధవారం ఉదయం 10 గంటల సమయంలో చూడగా.. పార్కింగ్ చేసిన బస్సులో నుంచి షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి బస్సు మొత్తం తగలబడింది. ఇది గమనించిన స్థానికులు నీళ్లు పోసి మంటలార్పే ప్రయత్నం చేశారు. సమాచారం అందుకున్న టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు, ఎస్ఐ అంబేద్కర్ ఘటనా స్థలానికి చేరుకొని ఫైరింజన్‌కు సమాచారమిచ్చారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను పూర్తిగా ఆర్పివేశారు. కాగా, బస్సుకు మంటలంటుకొని పెద్ద ఎత్తున పొగ రావడంతో స్థానికులు ఆందోళన చెందారు.

జాతీయ రెజ్లింగ్ టోర్నీకి తనీష

హైదరాబాద్, ఆట ప్రతినిధి: తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ వేదికగా జరిగిన రాష్ట్ర రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ చాటిన రెజ్లర్లను జాతీయ టోర్నీకి ఎంపిక చేశారు. బీహార్‌లో ఆగస్టు చివరి వారంలో 4వ జాతీయ రెజ్లింగ్ టోర్నీలో వీరు ప్రాతినిధ్యం వహించనున్నారు. అండర్-23 పురుషులు, మహిళల ఫ్రీ స్టయిల్ విభాగంలో తనీష, సాయిరోషిని, షెర్జా, కారుణ్య, శ్రీవాణి, అనూష, సిమ్రాన్, షేక్ నేహా ఉన్నారు. పురుషుల కేటగిరీలో దినేశ్, సయ్యద్ అబు, ఫరీద్, నీలేశ్, యశ్‌వర్ధన్, సలాబిన్ అమెర్, ఫాజిల్, అమర్‌నాథ్, శ్రావణ్ సింగ్, ముస్తాఫా పోటీ పడనున్నారు.

మంచి పనికి రివార్డ్.. లేకపోతే చర్యలే..

రాచకొండ సీపీ సుధీర్ బాబు

సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న అధికారులు మంచిగా పనిచేస్తే వారికి రివార్డ్ ఇస్తామని, లేకపోతే చర్యలు తప్పవని సీపీ సుధీర్‌బాబు హెచ్చరించారు. సంస్థాన్ నారాయణ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బాధితుల నుంచి లంచం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో వైరల్ అయిన వార్తలపై సీపీ స్పందించారు. ఈ మేరకు విచారణ జరిపి హెచ్‌సీ సూర్యనారాయణను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రాధాకిషన్‌రావు పై మరో కేసు

జూబ్లీహిల్స్, జూలై 17 : ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావుపై జూబ్లీహిల్స్ పీఎస్‌లో మరో కేసు నమోదైంది. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్‌కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల పేర్ల మీదకు బలవంతంగా బదలాయించారన్న ఫిర్యాదుపై కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా మరికొంత మందిపై కూడా కేసు నమోదైంది.

మైనర్ బైక్ డ్రైవింగ్.. రిటైర్డ్ ఏఎస్ఐకి గాయాలు

వెంగళరావునగర్, జూలై 17: రోడ్డుపై మార్నింగ్ వాక్ చేస్తూ వెళ్తున్న రిటైర్డ్ ఏఎస్ఐని బైక్ ఢీకొట్టింది. తీవ్రంగా గాయాలయ్యాయి. ఆ బైక్‌ను మైనర్లు నడిపిస్తున్నారు. మధురానగర్ పోలీసుల కథనం ప్రకారం.. జవహర్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ టి.ఆర్.బైరవయ్య మార్నింగ్ వాక్‌కు ఇంటి నుంచి యూసుఫ్‌గూడ కృష్ణకాంత్ పార్కుకు బయలుదేరాడు. పార్కు వద్ద రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న అతడిని అతివేగంతో దూసుకొచ్చిన బైక్ ఢీకొట్టింది. ఈ బైక్‌పై ముగ్గురు మైనర్లు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో బైరవయ్య కాలు విరిగింది. కంటిపై కూడా గాయాలయ్యాయి. బాధితుడిని చికిత్స కోసం దవాఖానకు తరలించారు. మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

డీఎస్సీ పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జూలై 17 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షల నేపథ్యంలో నేటి నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలులో ఉంటుందని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. పరీక్షా కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో ఐదుగురి కంటే ఎక్కువ మంది ఉండకూడదని, ఆంక్షలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య

కుత్బుల్లాపూర్, జూలై 17: చెట్టుకు ఉరేసుకొని గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్ బషీరాబాద్ ఎస్ఐ ధర్మేశ్ కథనం ప్రకారం.. దూలపల్లి ఫాక్స్‌సాగర్ చెరువు పక్కనున్న ఓ చెట్టుకు గుర్తు తెలియని ఓ వ్యక్తి సుమారు(40) తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాలు తెలిస్తే 8712568129, 9490617229 నంబర్లలో సమాచారం ఇవ్వాలని కోరారు.

రైలు కిందపడి..

మారేడ్‌పల్లి, జూలై 17: కుటుంబ కలహాలతో జీవితంపై విరక్తి చెందిన ఓ వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సికింద్రాబాద్ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన సుధాకర్ (44) కుటుంబ కలహాలతో భార్యా, పిల్లలకు 6 నెలల నుంచి దూరంగా ఉంటున్నాడు. మద్యానికి బానిసైన అతడు జీవితంపై విరక్తి చెంది.. అమ్ముగూడ- మౌలాలి రైల్వే స్టేషన్ల మధ్య గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు.

అసభ్యంగా ప్రవర్తించిన కండక్టర్ అరెస్టు

శేరిలింగంపల్లి, జూలై 17: ఆర్టీసీ బస్సులో యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన ఓ కండక్టర్‌ను రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. పుప్పాల్‌గూడకు చెందిన ఓ యువతి పోటీ పరీక్షల కోసం కొద్ది రోజులుగా హిమాయత్‌నగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకుంటున్నది. ఈ నెల 15న ఉదయం 8 గంటల సమయంలో పుప్పాల్‌గూడలో ఆర్టీసీ బస్సు ఎక్కింది. ఆ బస్సు కండక్టర్ బి.సుబ్బరావు (36) సదరు యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ ఘటనపై ఆ యువతి మరుసటి రోజు 16న తనకు జరిగిన తీరును వివరిస్తూ ట్విట్టర్‌లో పోస్టు చేయడంతో అది వైరల్‌గా మారి చర్చనీయాంశమైంది. ఈ ఘటనపై సంబంధిత సైబరాబాద్ పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయదుర్గం పోలీసులు మంగళవారం రాత్రి యువతి నుంచి ఫిర్యాదు తీసుకొని.. బీఎన్ఎస్ 75 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, కండక్టర్ సుబ్బరావును బుధవారం అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

'రూపవతి' ఆరోగ్యం సురక్షితమే

హైదరాబాద్, జూలై 17(నమస్తే తెలంగాణ): బోనాలు, మొహర్రం పర్వదినాల సందర్భంగా ఊరేగింపు కోసం తెలంగాణ ప్రభుత్వం కర్ణాటక నుంచి తీసుకొచ్చిన రూపవతి (ఏనుగు) సురక్షితంగా, ఆరోగ్యంగా ఉన్నట్టు అటవీశాఖ అధికారులు స్పష్టం చేశారు. నిజాం రెలీజియన్ ట్రస్ట్, అక్కన్న- మాదన్న దేవాలయం వారు మొహర్రం, బోనాల సందర్భంగా ఏనుగు ఊరేగింపు కోసం తెలంగాణ ప్రభుత్వాన్ని అనుమతి కోరుతూ లేఖ రాశారు. స్పందించిన అటవీశాఖ కర్ణాటక దావణగెరెలోని శ్రీ జగద్గురు పంచాచార్య మందిర్ ట్రస్ట్ నుంచి ఏనుగును తీసుకురావడానికి ఏర్పాట్లు చేశారు. కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చే క్రమంలో 'మొఖా' అనే ప్రదేశం వద్ద ఏనుగుకు మొదటిసారి పశువైద్య అధికారుల బృందం పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంగా ఉన్నదని ధ్రువీకరించారు. ఈ నెల 14న హైదరాబాద్ చేరుకున్న ఏనుగుకు నెహ్రూ జూపార్క్, తెలంగాణ పశుసంవర్ధక శాఖ వైద్యులు మరోసారి పరీక్షలు నిర్వహించారు. రూపవతి శారీరక, ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉన్నదని, ప్రవర్తన సాధారణంగా ఉన్నట్టు ధ్రువీకరించారు. ప్రస్తుతం రూపవతి పురానా హవేలీ ప్రాంతంలో వెటర్నరీ వైద్యుల సంరక్షణలో ఉంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-333815

PACKERS & MOVERS

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-334246

WATER PROOFING

★సాయి బాలాజీ వాటర్ ప్రూఫింగ్: బిల్డింగ్, స్లాబ్, బాత్‌రూం, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, ఎనీ లీకేజ్, బ్రాండెడ్ కెమికల్స్‌తో, 10 సం॥ గ్యారంటీతో చేయబడును. Ph: 9121195558. NT-326018

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-325884

OLD AGE HOME

★వృద్ధులు & భార్యాభర్తలు A/c & N/C అటాచ్డ్ బాత్‌రూం, మేడిపల్లి/ఉప్పల్, వృద్ధులు, బెడ్ పేషెంట్లు, ECIL, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతి, 24/7 మెడికల్ సర్వీస్. Ph: 7981467036, 9391039990, 9515474083. NT-333820

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665. NT-325763-All

PLOT FOR SALE

★వరంగల్ నేషనల్ హైవే ఫేసింగ్ 121 Sq.yds. జస్ట్ 11 లాక్స్ మాత్రమే, నియర్ యాదాద్రి ఆలేర్ మున్సిపాలిటీ, రిసార్ట్ మెంబర్‌షిప్ ఫ్రీ. మోర్ డీటెయిల్స్: 6304274859. NT-339533

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఅవుట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో 0% ఇంట్రెస్ట్‌తో 40 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-333829

★శ్రీశైలం హైవే RRR దగ్గరలో DTCP + ఫామ్ ల్యాండ్ ప్లాట్లు కలవు. ఇప్పుడు గజం: 7,000 రూపాయలుగల ప్లాట్లు కేవలం 5,000+3,500 రూపాయలకు మాత్రమే గజం ఇవ్వబడును. Ph: 9177619716. NT-327680

★అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న వరంగల్ హైవే AIIMS హాస్పిటల్, బీబీనగర్ రైల్వేస్టేషన్‌కు అతి సమీపంలో HMDA Approved మరియు Farm Plots కలవు. Ph: 9885877877. NT-325757

★450 Acres Golf Resort Sandalwood Farm Plots. Just Pay 2 Lacks only, Balance is Equal Installments. Free Club Membership & Resort Facilities. For Details: 9553147826. NT-325756

PLOT FOR SALE

★అతి తక్కువ ధరలో జడ్చర్ల Townకి ఆనుకుని 50 ఎకరాల ఫాంల్యాండ్ గుంట 4.50 లక్షలు మాత్రమే. అవకాడ మొక్కలతో ఆదాయం పంచి ఇవ్వబడును. Ph: 7396428222. NT-325754

FLAT FOR SALE

★కమ్రియల్ 2BHK, 1129 Sft., వెంకట్రాది థియేటర్ బ్యాక్ సైడ్, దిల్‌సుఖ్‌నగర్, JNTU నిజాంపేట్ రోడ్‌లో హైటెన్షన్ రోడ్ 2BHK, 1015 Sft., W/F & చైతన్యపురి ఫణిగిరి కాలనీ 2BHK, 980 Sft. Ph: 9550615070. NT-326033

WANTED

★దేవరయాంజాల్ (కొంపల్లి దగ్గర) మెడికల్ గోడౌన్‌లో (పాత VRL Co. ప్రక్కన) పని చేయుటకు 10/Inter పాస్/ఫెయిల్ అబ్బాయిలు 40 Yrs. వయస్సువారు కావలెను. ఫోన్: 9246156622, 8074316321. NT-14262

★Recruitment Special Drive: Part Time/Full Time/Work from Home for Women Entreprenuers, Home Makers, Enterprising Youth. Min. Qual: 10th & Above. Age: 18 & above. Call/Wapp: 7038822751, 9849002972. NT-327695

★డ్రైవర్ అవసరం! హైదరాబాద్‌లో ఎవరెస్ట్ ఫ్లిట్ CNG కార్ డ్రైవ్ చేయండి మరియు నెలకు Rs. 25,000* సంపాదించండి!! +91 9324912075 కి కాల్ చేయండి. NT-075

CHANGE OF NAME

★I, SUSHMA KATARI, D/o. Katari Narasimha, W/o. Tanuj Kumar Neeli, R/o. Plot No. 5, Anand Nilayam, Sai Nagar Colony, Picket, Secunderabad, have Changed My Name as SUSHMA TANUJ NEELI for all purpose. NT+TT-326165

★I, MYNAM USHA RAO, D/o. Pasupureddy Shankar Rao, R/o. H.No. 6-45/23, Flat No. 102, Naramada Residency, Near Green Fields Colony, Yadamma Nagar, VTC: Tirumalagiri, Po: Trimulgherry, Hyd., TS-15, have Changed My Minor Son Name from Master KRISHNA KOUSHIK MYNAM, S/o. Mynam Usha Rao to ROHITH KUMAR. NT+TT-326165

★I, M.ANANTHAMMA, W/o. Late M.Sathaiah, R/o. H.No. 2-6/1, Serilingampally, Nalagandla, Ranga Reddy Dist.-500 018, T.S. have Changed My Name from M.ANANTHAMMA to M.ANTHAMMA, W/o. Late M.Sathaiah for all purpose. NT+TT-326165

★I, BOLAVONI PAVAN KUMAR (Old Name), S/o. Bolavoni Madhu, R/o. 11-1-54, Zinkala Wada, Sanath Nagar Rly. Station, Moosapet Medchal, TS-500 018. Hence have Changed My Name to BOLOVONI PAVAN KUMAR (New Name), hereafter My Name is Known As BOLOVONI PAVAN KUMAR, S/o. Bolovoni Madhu (New Name). NT-326165

★I, RANGINENI MOUNIKA, D/o. Dugyala Venkateshwar Rao, Residing at D704a, Splendour Apts., Gajularamaram-500 055 have Changed My Name to DUGYALA MOUNIKA vide affidavit Dt: 15 Jul, 24, shown before Notary M.Srinivas Rao, Jeedimetla, Hyderabad. NT-15833

CHANGE OF NAME

★I, No. JC-334749P Nb Sub Chandra Shekhar C, R/o. Village-Muddaipet, Post-Pagidiyal, Mandal-Yalal, Dist-Vikarabad (Telangana), Pin-501 144 that My Daughter Name VISHNAVI is wrongly Recorded in My Army Records of My where as My Daughter as per Birth Certificate and Aadhar Card Correct Name is C VAISHNAVI. NT-325886

★I, RUHA FATEMA, D/o. Shaikh Khaja Moinuddin, DOB: 05-05-2005, R/o. House No. 4-188/23, KTT Colony, Dargah Khalij Khan, Kismatpura, Rajendranagar, Ranga Reddy District, Telangana. Changed My Name from RUHA FATEMA SHAIKH KHAJA MOINUDDIN to RUHA FATEMA, D/o. Shaikh Khaja Moinuddin. NT-327700

★I, SUBBA RAJU KAKARLAPUDI, S/o. KVVS Raju, R/o. KPHB Clny., Hyd. My Minor Daughter Name Changed to JYOSHNIKA VARMA KAKARLAPUDI (New Name) from JYOSHNIKA VARMA NADIMPALLY (Old Name) for future all purposes. NT-333849

LOST

★I, CHAKANA VISHNU VARDHAN GOUD, S/o. Late Chakana Lingam Goud, R/o P.No. 166, Navayuga Enclave, Bandangpet, Rangareddy-58, T.G. Lost My Original Sale Deed No.10705/1985, Dated 19-09-1985 was misplaced while travelling by Bus. If any one find, plz Call: 7386776642. NT-333850

★I, KALLEM ABHINAV REDDY, S/o. Suresh Kallem, R/o. H.No. 01-057/21/A, Sri Nilayam, Srini Avenue, Gate-3, High Tension Road, Pet Basheerabad, Jeedimetla, MedchalMalkajigir District-500 067, Telangana have Lost My Passport No. K7651340, while travelling. If any one found, please Cont: 7569026853. NT-325887

★I, MANDAPAKA JAWAHARLAL NEHRU, S/o. Mandapaka Sai Rama Murthy, C/o. 4-2-203/9, Bharathi Nagar, Bandlaguda Jagir, Rajendra Nagar-500 086, while I was travelling from Bandlaguda to Rajendra Nagar I Lost My Passport bearing Number: Y6742845, Date of Expiry: 27/06/2033. If found, Call me on Mobile: +91 9000679777. NT-326268

★RAJULA LAXMINARAYANA have Lost Passport bearing No: Z457675 while travelling from Puppalaguda to Narsingi, Hyd. on July 2nd, 2024, Tel: 9642091963. NT-36377

★I, NAGULAPALLI VINOD KUMAR, Resident of H.No. 15-89, Amrutha Colony, Street 4, Peerzadiguda, Uppal have Lost My Original Sale Deed Documents No. 2688/1996, 5330/2001, 7460/2003, issued by Pedda Amberpet Sub-Registrar Office, Ranga Reddy for Plot No. 46, Survey Number 230, 231, Pedda Amberpet, Ranga Reddy-501 505 and the same is not traceable. If anyone finds the Documents, please return the same to us by Contacting NAGULAPALLI VINOD KUMAR, Tel: (9063992842). NT-02794

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, 8-2-683, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L. : 9182777125
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

దొంగల ముఠా అరెస్ట్

ఏడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం

నిందితులను, వారి వద్దనుంచి స్వాధీనం చేసుకున్న వాహనాలను మీడియాకు చూపిస్తున్న పోలీసులు

మెహిదీపట్నం, జూలై 17: జల్సాలకు అలవాటు పడి.. డబ్బు కోసం ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ముగ్గురు సభ్యుల ముఠాను హబీబ్‌నగర్ పోలీసులు బుధవారం అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ టి.రాంబాబు కథనం ప్రకారం.. మల్లేపల్లి మాంగార్ బస్తీకి చెందిన కాంబ్లె విశాల్ అలియాస్ బుదియా (20), నాంపల్లికి చెందిన ఎండి. అబ్దుల్ రహమాన్ (19), సయ్యద్ అబ్బాస్ అలీ (19) కలిసి ఓ ముఠాగా ఏర్పడి, బైక్‌లను దొంగిలిస్తున్నారు. వీటిని రాంకోఠిలో విక్రయించి, వచ్చిన డబ్బుతో జల్సాలు చేస్తున్నారు. బుధవారం అందిన విశ్వసనీయ సమాచారం మేరకు హబీబ్‌నగర్ క్రైం సిబ్బంది మాంగార్ బస్తీలోని సయ్యద్ అబ్బాస్ అలీ ఇంటిపై దాడి చేయగా.. అక్కడ దొంగిలించిన వాహనాలను గుర్తించారు. అతడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి విచారించగా.. చేసిన నేరాలను ఒప్పుకున్నాడు. అతడు ఇచ్చిన సమాచారం మేరకు విశాల్, రహమాన్‌ను కూడా పోలీసులు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి ఏడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.